## ధరణితో ధరలు పెరిగినయ్..



ములుగు, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : ధరణి పోర్టల్ వల్ల భూములకు భద్రత పెరిగి ధరలు సుత పెరిగినయ్. గతంలో పట్వారులు పట్టా మార్పిడి కోసం ఎంతో ఇబ్బంది పెట్టే వారు. రెండున్న కాడ మూడు రాసి ఇదేంది అంటూ రైతులను గోస పెట్టి లంచాలు తీసుకునేటోళ్లు. వాళ్ల చుట్టూ తిరిగి చెప్పులు అరిగేది. ఇప్పుడు ఆ గోస లేదు. తెలంగాణ వచ్చినంక రైతులు బాగు పడుతున్నరు. 24 గంటల కరెంట్‌తో పాటు రైతు బంధు పైసలతో రంది లేని వ్యవసాయం చేస్తున్నరు. ధరణి ఉండటం వల్ల వేలి ముద్ర పెట్టి పేరు ఎక్కించుకుంటున్నరు. పట్టా మీదికి వేరే వాళ్లు రాకుండా బందోబస్తుగా ఉన్నది. ధరణి మీద నాకు నమ్మకం ఉంది.

**- ఉప్పల శ్రీను,మాధవరావుపల్లి, ములుగు.**

## అప్పట్ల కరెంట్ కోసం ఇబ్బందులు పడ్డం



తాడ్వాయి, నవంబర్ 22 : కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నం. ఎప్పుడొస్తదో తెలియదు. నిత్యం పొలాల వద్దే విద్యుత్ కోసం ఎదురు చూసెటోళ్లం. అర్ధరాత్రి పంటపొలాల్లో కరెంట్ కోసం చూసుకుంట పండుకునెటోళ్లం. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలు తీరినయ్. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుండడంతో సరైన సమయంలో ఇబ్బంది లేకుండా పంటలకు నీరు పారిస్తున్నం. పంట దిగుబడి కూడా పెరిగింది. రైతులు ఆనందంగా వ్యవసాయం చేస్తున్నరు. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్న కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలి.

**- గడ్డం శ్రీకాంత్, యువ రైతు, నర్సింగపురం, తాడ్వాయి.**



## ఇంటి వద్ద ఓటేసిన 125 మంది

ములుగు టౌన్, నవంబర్ 22 : ములుగు నియోజకవర్గంలో ఇంటి వద్ద నుంచి 125 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఫారం 12డి కింద 80 ఏళ్ల పైబడిన వారు, 40 శాతం దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీస్ వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా ఈసీ చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా నియోజకవర్గంలో వృద్ధులు 87, దివ్యాంగులు 65, ఎసెన్షియల్ సర్వీస్ ఒకరు మొత్తం 153 మందికి ఈసీ ఆమోదం తెలిపిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెల 20 నుంచి ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియలో మొదటి రోజు 52 మంది, రెండో 32 మంది, మూడో రోజు 41 మంది ఓటు వేశారని, మూడు రోజుల్లో మొత్తం కలిసి 125 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. 22 వరకు ఓటు వేయని వారికి 23, 24, 25 తేదీల్లో అవకాశం ఇస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



ఇంటి వద్ద ఓటు వేస్తున్న వృద్ధురాలు

## 120 ఎక్సైజ్ కేసులు నమోదు

ఏటూరునాగారం, నవంబర్ 22 : ఎన్నికలో కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు భూపాలపల్లి ఎక్సైజ్ పరిధిలో 120 కేసులు నమోదు చేసి 52 మందిని అరెస్టు చేసి 1773 లీటర్ల మద్యం, 1842 బీర్లు, 1900 లీటర్ల గుడుంబా, 70 వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు స్థానిక కార్యాలయంలోస్వాధీనం చేసుకున్న మద్యం, మత్తు పదార్థాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపేట మండలంలోని మల్లూరు, నర్సింహసాగర్‌లో దాడులు నిర్వహించి ఆరు లీటర్ల మద్యం, ఐదు లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లింగాచారి, సీఐ ఫకీరా, రాజ సమ్మయ్య, ఎస్సై వెంకన్న, చందు పాల్గొన్నారు.



ములుగు రూరల్ : పార్టీలో చేరిన వారితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



మంగపేట : పార్టీలో చేరిన వారితో జిల్లా అధ్యక్షుడు, మండల నాయకులు

# బీఆర్‌ఎస్‌లోకి వలసల పరంపర

- **వివిధ పార్టీల నుంచి భారీగా చేరికలు**
- **ఆహ్వానించిన పోచంపల్లి, కాకులమర్రి**

ములుగు రూరల్, నవంబర్ 22 : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీఆర్‌ఎస్‌లోకి వలసల పరపర కొనసాగుతూనే ఉంది. వివిధ పార్టీలు, కుల సంఘాల నుంచి భారీగా పార్టీలో చేరారు. ఇందులో భాగంగా మండలంలోని జీవంతరావుపల్లి గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గంధ్రకోట సుధీర్‌యాదవ్ ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపునకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన ఇతర పార్టీల నాయకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు కొండబోయిన స్వామి, అంగోత్ తారక్, చిన్న సారయ్య, శ్రీనివాస్, సంతోష్, రోహిత్, కొండబోయిన పెద్ద రవి తదితరులున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, మాజీ ఎంపీపీ డోలి రమేశ్, నాయకులు అంగోత్ భూపాల్, రతన్‌సింగ్, అజ్మీరా భాస్కర్, పాల్తియ రాజశేఖర్, పూర్ణచందర్, కొండబోయిన సదయ్య, అజ్మీరా రాజేశ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

**కాకులమర్రి సమక్షంలో..**

మంగపేట : బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన 100 మంది వడ్డెరలు, బోరునర్సాపురం నుంచి ఒకరు బుధవారం పార్టీలో చేరగా, వారికి జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల తెలంగాణ ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, మతం పేరుతో బీజేపీ ప్రజలను విడదీస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నదన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నాడు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి కృష్ణ, నూనె లింగయ్య, నర్రా శ్రీధర్, వలీబాబా, చిట్టి మల్ల సమ్మయ్య, కుర్బాన్‌అలీ, బచ్చలకూరి ప్రసాద్, నర్రా కిషోర్, వసురాంనాయక్, తిరుపతి, మూగల రమేశ్, ఏకాంతం, ప్రశాంత్, మూగల రాము, చిట్యాల నరేశ్, జాడి కృష్ణ, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలోని నల్లగుంట గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు రూపుసింగ్‌నాయక్‌తో పాటు పదిమంది బుధవారం గ్రామ సర్పంచ్ మందల సుచరితా శ్రీధర్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు పోరిక హర్జినాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మందల మధూకర్‌రెడ్డి, సాద రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూర్ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న సర్పంచ్

# అభివృద్ధిని చూసి ఓటేయాలి

- **నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **ఇంటింటా ప్రచారంలో బీఆర్‌ఎస్ శ్రేణులు**

తాడ్వాయి, నవంబర్ 22 : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. మండల కేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, కాటాపురంలో దిడ్డి మోహన్‌రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో దిలావర్‌ఖాన్, లాలయ్య, సత్యనారాయణ, సయ్యద్ హుస్సేన్, హరీశ్, వెంకటేశ్, అనిల్, నర్సింగరావు, బాబు, రవి, రాజు, రోమన్, యాకూబ్, మనోజ్‌రెడ్డి, వంశీ, నవీన్, గంగరాజు, సలేందర్ తదతరులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారంలో..**

ఏటూరునాగారం : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు బుధవారం బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ప్రచారాల్లో పార్టీ మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, అల్లి సుమలత, అల్లి శ్రీను, దొడ్డ కృష్ణ, సర్దార్‌పాషా, సప్పిడి రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పస్రాలోని 3వ వార్డులో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ములుగు అభివృద్ధి నాగజ్యోతితో సాధ్యమవుతుందని, ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, తాటికొండ శ్రీనివాసాచారి, చందర్‌రాజు, వెంకట్‌రెడ్డి, రమేశ్, మధు, నర్సిరెడ్డి, అశోక్‌బాబు, శ్రీనివాస్, సంపత్, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : బడే నాగజ్యోతిని గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్‌లో జడ్పీటీసీ గై రుద్రమదేవీఅశోక్, లక్ష్మీదేవిపేటలో రాష్ట్ర నాయకులు సూర్యనేని మురళీధర్‌రావు, సర్పంచ్ గట్టు కుమారస్వామి, నల్లగుంటలో సర్పంచ్ మందల సుచరితాశ్రీధర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్లు మాడుగుల రమేశ్, గోపాల్‌రావు, సాదా యాదగిరి, వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, కూరెళ్ల రామాచారి, సింగరగుంటపల్లి, ఇంచెంచెరువుపల్లిలో నర్సాపూర్ క్లస్టర్ ఇన్‌చార్జి ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, రామంజాపూర్‌లో ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్మోహన్‌రావు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో అంతటి రాము, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : రామన్నగూడెంలో ప్రచారం



గోవిందరావుపేట : ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ

**కన్నాయిగూడెంలో..**

కన్నాయిగూడెం : బీఆర్‌ఎస్ అభ్యర్థి నాగజ్యోతి గెలుపును కోరుతూ మండలంలో స్థానిక నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముప్పనపల్లి, బుట్టాయిగూడెంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, సీనియర్ నాయకుడు కావిరి చిన్నికృష్ణ, ఉపాధ్యక్షుడు చిట్టెం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ కావిరి పద్మ, వెంకటయ్య, లక్ష్మణ్, రాజబాబు, రాజు, లక్ష్మీపతి, సూరయ్య, నాగార్జున్, సమ్మయ్య, సూర్యారావు, భిక్షపతి, చిన్న మల్లయ్య, సత్యం, అంకులు, రమేశ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



కన్నాయిగూడెం : ప్రచారం చేస్తున్న నాయకులు